# పద్మ కళ ::

డి. రామారావు
(సారస్వత సమితి)

తల్లితండ్రులులేని అనాథ పద్మ—సాహిత్యదేశం లోని కవికుమారుల దృష్టిలోపడని కష్టజీవి—

ప్రేమతత్వంలోపడి ప్రణయినికోసం ఆలాపించే ప్రేమకవులకా పేదపిల్లయేతనా పరంపరలు యేలా తెలుస్తాయి-?—ఊహాగానంలోపడి ప్రణయ సామ్రాజ్యాభిషిక్తత్వంకోసం పరితపిస్తున్నారే కాని పద్మ పాపపుదినాలుగురించి ఒక్కరూ విచారించలేదు...సరికదా కడకు కడకంటిచూపైనా లేక పోయింది. ఆ అనాథ పద్మకి—

మండుటెండలో ఆరోడ్డుప్రక్కని కూర్చుని వచ్చి పోయేవారిని యాచిస్తూన్న పద్మ వదనారవిందం అందరికీ వెగటుకలిగించింది—"ఛీ—ముష్టిముండా, అంటూ యేవగించుకుని పక్కపక్కలనుంచి నడక సాగించేరు—ఈ స్వార్థలోకంలోని మాయాప్రజలు-

"బాబా! పైసా-" అని చాపుతూన్న ఆ చిన్నారి హస్తాలు సంఘంలో చైతన్యం కలిగించలేక పోయేయి—లినీమబ్బులలోని జాబిల్లిరేఖలా నీరసించిన ఆ వదనారవిందం సాహిత్యలోకంలో చిరస్థాయి సంపాయించలేకపోయింది—చిక్కిన ఆ శరీరం స్వార్థపరుల కఠినహృదయాలలో...దయారసం చిమ్మలేకపోయింది—

కాలచక్రం గిర్రున తిరిగిపోతున్నది—మొగ్గలు వికసిస్తున్నాయి—వికసించి పుష్పిస్తున్నాయి—పుష్పించి వాడిపోతున్నాయి—వాడిపోయినది రాలి భూమాతఒడిలో సమాధులు కట్టుకుంటున్నాయి—

ఈ పదహారు సంవత్సరములలోనూ పద్మ అనేకమంది దృష్టిపథాలలో పడ్డాది—జమీందార్లు చీదరించుకున్నారు—ధనమదాంధులు మదమెక్కిన పశువులలా సంచరించేరు—రౌడీలు చేతులోని కన్నం కొన్ను లాక్కుని లెంపలు వాయించేరు. కవికుమార్లు కలం పాళీలు చిట్లించి పూర్తిగా సిరా దులిపేసేరు—శాస్త్రజ్ఞులు, సంస్కర్తలూ, చీకాకు పడ్డారు. సంఘం చించిచెండాడింది—లోకం ఆడి పోసుకుంది—జాతి తన తీక్షణ కిరణాలు ప్రజ్వలింప చేసింది—

స్వార్థపరులు యిప్పుడు తమ దృష్టులను పద్మపై త్రిప్పేరు—జమీందార్లు చేసన్న చేసి మోటారుకార్లని "స్లో" చేసేరు—ధనమదాంధులు ఆ అభాగినీ శరీరాన్ని రాసుకుపోతూ తాత్కాలిక సౌఖ్యం అనుభవిస్తున్నారు—ప్రజల చూపులలో నే కాక పద్మ భావకుమారుల దృష్టులలోకూడపడింది-ఉన్మత్తులై కలం తుప్పు వదలించి ఉపయోగంలేని ప్రణయగీతాలుతో ముంచెత్తి తేలుస్తున్నారు పద్మని—

ఇదంతా ఆమెకి భయవిస్మయాశ్చర్యములు కలిగించి తబ్బిబ్బు చేస్తున్నాయి—తానొక్కతె—ఈ ప్రపంచకంలో తనకెవ్వరూ తోడులేరు—ఆమెకి తోడు అవసరం—యవ్వనవతివంటిదైతే సంఘం యెంతపనికేనా పూనుకుంటుంది—హర్షించి ఆమోదిస్తుంది సంఘ లోకం—

జమీందార్లు—ధనవంతులు—రౌడీలు—స్వార్థపరులు—అంతా ఆ...అనాథను....ఆ దిక్కుమాలిన పక్షిని...ఓ భోగవస్తువుగా—సౌఖ్యం తీర్చగలిగే సినీమా చిత్రంలా—చూచి—భోగించి—

* స్త్రీలపాలిట "శ్రీవిన్ అమ్మ" కల్పవృక్షమని చెప్పనగును. *

పుల్లాకులా—విడిచిపెట్టడానికే ప్రయత్నిస్తున్నారు గాని—తమ తోడునీడగా చూచుకుని జీవితపర్యంతం ఆమెతోనే ప్రేమసామ్రాజ్యంలో మునిగి తేలియాడడానికి ఒక్కరూ ముందంజవేయకుండావున్నారు—ఆ అపూర్వజ్యోతి అందరికీ కావాలి—అయితే ఆ జ్యోతి ప్రకాశంలో తన జీవితకాలం వెళ్ళబుచ్చడానికిమాత్రం ఒక్కరూ ఒప్పుకోరు—కావాలన్న యువకులు ముందుకురారు—కారణం-? సంఘభయమే—!

పద్మకిదంతా అయోమయంగావుంది—జాతి ఏకాకని నిరాకరిస్తున్నాది-సంఘం—అ...నిరసించి-వెంట తరుముతున్నాది—లోకం ఆడిపోసుకుంటున్నాది—తన అపూర్వ సౌందర్యమే తనపాలిటి ఘోరతర శత్రువయింది—అందుకే ఈర్ష్య—క్రోధం—పగ—ప్రపంచకంలో తాండవిస్తున్నాది-భరించలేకపోయింది—ప్రకృతిలోపడి ప్రయాణం సాగించింది—

సాహిత్యలోకంలో చిరస్థాయి సంపాయించుకోడానికే అన్నట్టు ఆ అనాథపద్మకి సనాథుడుగా యెదురైయేడు కళాధరుడు—

కళాధరుడు కవికుమారుడు కళాప్రియుడు—సంస్కరణాభిలాషి—ప్రేమాభిలాషి—పొంగిపోయింది పద్మ—వాళ్ళిద్దరికీ పెళ్ళిచేసింది ప్రకృతిమాత,—

ఈ సంగతి గ్రహించింది లోకం-ఉప్పొంగిపోయిన మహాసముద్రంలా--వాళ్లిద్దరిమీదా విరుచుకుపడ్డాది—

జమీందార్ల, మనస్సులలో ఈర్ష్య—

ధనవంతుల గుండెలలో కోపం—

రౌడీల హృదయంలో పగ—

కాలచక్రంలో మూడు దినాలే గడిచేయి—తెల్లవారింది—ఆ నవ్యదంపతుల భౌతికశరీరాలు భూమాతఒడిలో నిద్రపోతున్నాయి—

ప్రకృతి సమాధి కట్టింది—

గగనసుందరి తుషారకణాలతో అభిషేకం చేసింది—

ఆ దంపతులిద్దరూ లక్ష్మీనారాయణుల హృదయాలలోకలసిపోయేరు—

అదే ఆనందమయం—

అదే పద్మకళ—

"రేంగ్-టో"
దగ్గులకు, క్షయరోగానికి యీ మందును వాడండి.

**RANG-TO** (Regd)

క్షయరోగపు చిహ్నములుగాని, ఊపిరి తిత్తులకు సంబంధించిన ఏ నొప్పిగాని, జలుబు, దగ్గుగాని ఉన్నచో తక్షణం పిల్లలుగాని, పెద్దలుగాని "రేంగ్-టో" మందును సేవించవలెను. సుప్రసిద్ధ వైద్యశిఖామణులును, క్షయ చికిత్సా నిపుణులును అనుభవంతో చెప్పినప్రకారం తయారు చేయబడినది. వెంటనే గుణమిస్తుంది.

మోతాదు:— పెద్దలు రెండు చెంచాలు మోతాదు మంచినీళ్లతో రోజుకు మూడుసార్లు.
పిల్లలు: వైద్యుల సలహా ప్రకారం.
ప్రతి మందుల షాపులలోనూ దొరకును.

Price per bottle Rs. 2—12—0.
Postage & Packing Extra.

*Sole Agents:*—**STOCKING & Sons.,**
Vepery, Madras. (ఏజంట్లు కావలెను)

* "శ్రీవిన్ అమ్మ" తలనూనె పుష్పరసములతో తయారుచేసింది. *